ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 252 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 18 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

ఇళ్లు కూల్చారు సరే... మరీ ఇఎంఐలు ఎవరు కడతారు?

ఎమ్మెల్సీ కవిత
కొద్దిగా మానవత్వాన్ని చాటుకోండి

హైదరాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొట్టిన ఇండ్లకు బ్యాంకు నుంచి అప్పులకు ఇఎంఐలు ఉంటే సీఎం రేవంత్‌రెడ్డి కడతాడా అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్ చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో ప్రస్తావించగా.. ఎమ్మెల్సీ కవిత పలు అంశాలపై ప్రశ్నలు సంధించారు. మూసీ నది విషయంలో డీపీఆర్ ఆధారంగా అంచనా వ్యయాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. కానీ రూ. 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వ ఆశ్రయించినట్లు మాకు నిర్దిష్టమైన సమాచారం ఉంది. ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా..? డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పింది. ఏ తేదీన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించింది. మూసీ కోసం రూ. 14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఏ ప్రాతిపదికన అడిగారు. ఒక వేళ కేంద్రాన్ని సాయం కోరడం, ప్రపంచ

..మిగతా 2లో

స్పోర్ట్స్ వర్సిటీ బిల్లుకు శాసనసభ ఆమోదం



యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్‌వర్సిటీ బిల్లుకు ఆమోదం
విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం
తెలంగాణ జీఎస్‌టీ సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం
బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసన బిల్లులకు ఆమోదం
ఎలాంటి చర్చ లేకుండానే మూడు బిల్లులకు ఆమోదం
జీఎస్టీ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి జూపల్లి
జీఎస్టీ చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
ఎలాంటి చర్చ లేకుండానే జీఎస్టీ చట్ట సవరణ బిల్లుకు ఆమోదం
లగచర్ల ఘటనపై చర్చకు విపక్షాల పట్టు
నల్లచొక్కాలతో అసెంబ్లీకి బీఆర్ఎస్..
నిరసనల మధ్య శాసనసభ నేటికి వాయిదా

హైదరాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత ఉదయం): తెలంగాణ శాసనసభ మూడు కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసన మధ్య ఈ బిల్లులకు ఆమోదం తెలిపింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులకు ఆమోదం లభించింది. ఎలాంటి చర్చ లేకుండా బిల్లులను ఆమోదించారు. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చకు బీఆర్ఎస్ పట్టుబట్టింది. లగచర్ల రైతుకు సంకెళ్లు వేయడంపై చర్చ జరపాలని డిమాండ్ చేసింది. వాయిదా తీర్మానాల కోసం బీఆర్ఎస్, బీజేపీ డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల నిరసనల మధ్యే శాసనసభ మూడు బిల్లులను ఆమోదించింది. రాష్ట్ర పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఆ తర్వాత సభ నేటికి వాయిదా పడింది. ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై సభలో రగడ చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం అసెంబ్లీ మొదలవగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 2024 నవంబర్ వరకు ప్రభుత్వం గ్యారంటీ

..మిగతా 2లో

థియేటర్ తొక్కిసలాట ఘటన

బాలుడు శ్రీతేజ్ పరిస్థితి విషమం
ఆస్పత్రిలో పరామర్శించిన సిపి సివి ఆనంద్
సంధ్య థియేటర్ లైసెన్స్ రద్దు దిశగా చర్యలు

హైదరాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత ఉదయం): ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్‌కు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. మంగళవారం కిమ్స్ ఆసుపత్రికి వచ్చిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్.. వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి క్రిస్టినాతో కలిసి బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు. '13 రోజులుగా బాలుడికి చికిత్స కొనసాగుతోంది. ప్రస్తుతం వెంటిలేటర్ సాయంతో చికిత్స అందిస్తున్నారు. డిసెంబరు 4న జరిగిన తొక్కిసలాట ఘటనలో శ్రీతేజ్‌కు ఆక్సిజన్ అందక బ్రెయిన్ డ్యామేజ్ అయింది. వెంటిలేటర్ సాయంతో ఆక్సిజన్ అందిస్తున్నారు. పూర్తిగా కోలుకునేందుకు సమయం పడుతుందని వైద్యులు చెబుతున్నారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు బులిటెన్ విడుదల చేస్తారని సీపీ తెలిపారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇదిలావుంటే ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈనెల 4న రాత్రి పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా

..మిగతా 2లో

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే

ఎంఐఎం ఊరుకోదు

ఆందోళన చేయటానికి సిద్ధంగా ఉన్నాం: అక్బరుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత ఉదయం): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోతే ఎంఐఎం ఊరుకోదు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బకాయిలను బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించింది. బీఆర్ఎస్ పెట్టిన బకాయిలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిందే అని ఓవైసీ డిమాండ్ చేశారు. శాసనసభలో జీరో అవర్ సందర్భంగా ఎమ్మెల్యే ఓవైసీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని ప్రస్తావించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, కాలేజీల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నిధుల విడుదల చేయకపోవడంతో 7 లక్షల మంది విద్యార్థులు ప్రతి ఏడాది నష్టపోతున్నారు. ఈ నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసి కాలేజీలు నడుపుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడం కారణంగా.. 20 లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా బాధపడుతున్నారు. 4 లక్షల మంది టీచింగ్ స్టాఫ్ సమయానికి జీతాలు పొందలేకపోతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం మరిచిపోవద్దు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడంతో చాలా కాలేజీలు మూతపడుతున్నాయి. ఏడాది కాలం నుంచి

..మిగతా 2లో

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల

వినూత్న నిరసన

హైదరాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత ఉదయం): లగచర్ల రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న పద్ధతిలో నిరసన తెలిపారు. నల్ల రంగు అంగీలు, చేతులకు బేడీలు వేసుకుని ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరయ్యారు. ఇదేమి రాజ్యం.. ఖాకీ రాజ్యం.. దోపిడి రాజ్యం, లాఠీ రాజ్యం.. లూఠీ రాజ్యం, రైతులకు సంకెళ్లా సిగ్గు సిగ్గు అంటూ అసెంబ్లీ లాబీల్లో నినాదాలు చేశారు. లగచర్ల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శాసనమండలి సభ్యులు కూడా మండలిలో నల్లరంగు దుస్తులు ధరించి నిరసన తెలిపారు. అంతకుముందు పరిశ్రమల పేరుతో బలవంతపు భూసేకరణ, రైతుల అరెస్టుపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఈ అంశాలపై సభలో చర్చించడానికి అనుమతించాలంటూ స్పీకర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వాయిదా తీర్మానం అందజేశారు.

బీఆర్ఎస్‌పై ఆర్థిక శాఖ మంత్రి మాటలు

అవాస్తవం: హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్‌పై కావాలనే బురద జల్లుతున్నారని, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఉచిత విద్యుత్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఖండించారు. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉచిత విద్యుత్‌కు రూ. 65 వేల కోట్లు విద్యుత్ శాఖకు చెల్లించామని స్పష్టం చేశారు. కానీ భట్టి విక్రమార్క తప్పుడు లెక్కలు చెబుతూ సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో రూ. 1,27,208 కోట్లు అప్పు చేసి కొత్తగా ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదు. మా హయాంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. మిషన్ భగీరథ

..మిగతా 2లో

రాష్ట్రపతి ముర్ముకు హైదరాబాద్‌లో ఘన స్వాగతం

హైదరాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత ఉదయం): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. హకీంపేట విమానాశ్రయంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమెకు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో గవర్నర్, సీఎంతో పాటు మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నారు. రాష్ట్రపతి హకీంపేట నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు. శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి హైదరాబాద్ వచ్చారు. రాష్ట్రపతి రేపు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ నెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హెూం కార్యక్రమం నిర్వహిస్తారు.

లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 (ప్రభాత ఉదయం): ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించేందుకు రూపొందించిన బిల్లు మంగళవారం లోక్‌సభ ముందుకు వెళ్లింది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం సభలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లులను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సభలో ప్రవేశపెట్టారు. విస్తృత సంప్రదింపులు జరిపేందుకు గానూ పార్లమెంటు ఉభయసభల ఉమ్మడి కమిటీకి ఈ బిల్లును సిఫారసు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మేఘ్వాల్ కోరారు. ఎంపీల సంఖ్య ఆధారంగా ఆయా పార్టీలకు ఈ కమిటీలో చోటు కల్పించనున్నారు. ఏ పార్టీ తరఫున ఎంతమంది సభ్యులు ఉంటారో స్పీకర్ సాయంత్రానికి ప్రకటించనున్నారు. అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీ నుంచి కమిటీ చైర్మన్ ఉండనున్నారు. కమిటీలో ఉండేందుకు ఎంపీల పేర్లను ఇవాళే ప్రతిపాదించాలని రాజకీయ పార్టీలను స్పీకర్ కోరనున్నారు. ప్రాథమికంగా ఈ కమిటీ కాలపరిమితి 90 రోజులు విధించనున్నారు. తర్వాత ఈ గడువును పొడిగించే అవకాశం ఉంది. కాగా, జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు 32 రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వగా, 15 పార్టీలు వ్యతిరేకించినట్టు ఇప్పటికే రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ప్రకటించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు

..మిగతా 2లో

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టడం అమానుషం

అన్నం పెట్టే రైతన్నలను విడుదల చేయాలని డిమాండ్....కార్పొరేటర్లు

కూకట్‌పల్లి,డిసెంబర్ 17 (ప్రభాత ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం అన్నం పెట్టే రైతన్నలను జైల్లో పెట్టి నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనమని కార్పొరేటర్లు సతీష్ గౌడ్, రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ లు అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశానుసారం లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు విరుద్ధంగా నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కూకట్ పల్లి వై జంక్షన్ వద్ద బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, కృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ చౌదరి, రాజేష్ రాయ్, నాయకులు పవన్ కుమార్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, బొట్టు విష్ణు, రమణ, భాస్కర్ రావు, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయమే అరుణోదయ లక్ష్యం

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క...

అరుణోదయ సాంస్కృతిక వేదికలన్నీ ఏకమవాల్సిన అవసరం ఉంది - దరువు అంజన్న

కుత్బుల్లాపూర్,డిసెంబర్ 17 (ప్రభాత ఉదయం) బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై సామాజిక న్యాయమే లక్ష్యంగా సాంస్కృతిక ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షురాలు విమలక్క అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా రెండు రోజుల నుండి జరిగిన 50 వసంతాల అరుణోదయ సభలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ సామాజిక న్యాయమే లక్ష్యంగా మరో 50 సంవత్సరాల పాటు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉద్యమ కార్యచరణ ఉంటుందని అన్నారు. ఆటపాటలతో కళారూపాలతో ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకెళ్తామని ఆదివాసీలు అడవులు సహజ వనరులు దేశ సంపద ప్రజలకు దక్కకుండా బహుళ జాతి సంస్థలు కొల్లగొడుతున్నాయని వాటికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నేత కవి గాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ అరుణోదయ సంస్థలన్నీ ఎవరికి వారే విడివిడిగా ఉద్యమాలు చేస్తున్నాయని ఇప్పటికైనా అరుణోదయ సంస్థలన్నీ ఏకతాటిపై నడవాల్సిన అవసరం ఉందని, అప్పుడే శత్రువుతో బలంగా పోరాడుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అరుణోదయ సంస్కృతి సమాఖ్య ప్రజా కలలు సంస్కృతిని నిర్మించడంలో ముందంజలో ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అరుణోదయ ముందు భాగంలో నిలిచిందని బహుజన బతుకమ్మ పేరున విమలక్క పల్లె పల్లె తిరిగి ప్రజా సంస్కృతిని బతుకమ్మ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారని, మరో ఉద్యమాన్ని నిర్మించారని తెలియజేశారు. "బతుకమ్మ అంటే కేవలం ఒక పండుగనే కాదని అది ఒక ఉద్యమమని" అది దళిత బహుజన ఉద్యమం అని అరుణోదయ ఎప్పుడు అంటుందని ఆయన గుర్తు చేశారు. మనల మనకు తేడాలు వస్తే సర్దుకోవాలి, ఆ గండు చీమలు చూసి మనం నేర్చుకోవాలి, ఏ ఫలం కోరి రణం చేసే వాళ్ళం కాదురా, మనం గుండెజారిపోతే ప్రజలకు అండ ఎవడురా, అనే పాట సబికుల్ని ఆలోచింపజేసింది.అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నూతన కార్యవర్గం ప్రకటించారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ గౌరవ అధ్యక్షురాలుగా విమలక్క, తెలంగాణ అధ్యక్షులుగా ఏపూరి మల్లూర్, ప్రధాన కార్యదర్శిగా రమేష్ పోతుల, ఉపాధ్యక్షులుగా అనిత కుమారి ప్రభాకర్, సురేష్, సహాయ కార్యదర్శులుగా రాకేష్, నూతన్ కోశాధికారిగా భాస్కర్ నాయక్,కార్యవర్గ సభ్యులుగా చిన్నన్న,రామన్న, పాల్, తుడుం స్వామి, కుర్తి లింగన్న, గంగారత్నం, మహమ్మద్ ఆఫీజ్‌లను ఎన్నుకొన్నారు.

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిని సన్మానించిన జిల్లా నాయకులు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17(ప్రభాత ఉదయం)గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్‌రె డ్డి ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు, మండలాల అధ్యక్షులు మంగళవారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజారీటిని నమోదు చేసుకున్న జక్కిడి శివ చరణ్ రెడ్డి ని బండ్ల సాయి సాకేత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు చిట్టెం పురుషోతం రెడ్డి, తాలుకా అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, అభినందించి శాలువాతో సన్మానించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి, మరియు ఆరు గ్యారెంటీ హామీలను కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని జక్కిడి శివ చరణ్ రెడ్డి వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో:యువ నాయకులు హర్ష వర్ధన్ రెడ్డి,జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిట్టెం పురుషోత్తం రెడ్డి,జిల్లా జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ అధ్యక్షుడు కురువ సురేష్, మల్దకల్ మండలం అధ్యక్షుడు తిమ్మప్ప, కె టి దొడ్డి మండలం అధ్యక్షుడు మల్లేష్ గౌడ్,గట్టు మండలం అధ్యక్షుడు ఎండి మహబూబ్, గద్వాల మండలం వైస్ ప్రెసిడెంట్ యుగందర్,ధరూర్ మండలం వైస్ ప్రెసిడెంట్ టి పరుశరామడు, పట్టణ యువ నాయకులు ఎంకే ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

థియేటర్ తొక్కిసలాట ఘటన

మొదటి పేజీ తరువాయి...

థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల జరిగిన ఘటనపై లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో తెలపాలంటూ నోటీసులు జారీ చేశారు. దీనిపై పది రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు.థియేటర్‌కు ఇరువైపులా రెస్టారంట్‌లు ఉన్నాయని, నటులొస్తే భద్రత కల్పించలేమని చిక్కడపల్లి పోలీసులు ముందుగానే హెచ్చరించినట్టు ఓ రిపోర్టు సామాజిక మాధ్యమాల్లో ఇప్పటికే వైరల్ అయింది. సంధ్య 70ఎంఎం, 35ఎంఎం రెండు థియేటర్లు ఒకేచోట ఉండగా, వీటిలో దాదాపు 2,520 సీటింగ్ కెపాసిటీ ఉంది. మహిళలు థియేటర్‌లోకి వెళ్లేందుకు ప్రత్యేకంగా ఎంట్రీ, డిస్‌ప్లే బోర్డులు ఎక్కడా ఏర్పాటు చేయలేదు. ప్రేక్షకులు థియేటర్‌లోకి వెళ్లేందుకు ఒకటే మార్గం ఉంది. ఎక్కువ మంది ప్రేక్షకులు థియేటర్‌కు వచ్చే విధంగా ప్రోత్సహిస్తోన్న యాజమాన్యం .. రద్దీని నియంత్రిచేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వచ్చిన సమయంలో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందడం, బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటనను పోలీసులు తీవ్రంగా పరిగణించారు.

స్పోర్ట్స్ వర్సిటీ బిల్లుకు శాసనసభ ఆమోదం

మొదటి పేజీ తరువాయి...

ఇచ్చిన రుణాలు రూ.51,200 కోట్లు అని భట్టి తెలిపారు. అయితే భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై హరీష్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందనేది అవాస్తవమన్నారు. రూ.51 వేల కోట్ల అప్పు చేశామని ఒప్పుకున్నారన్నారు. ఇవాళ మరో రూ.3 వేల కోట్ల అప్పు తీసుకున్నారని.. ఒక్క ఏడాదిలో లక్షా 27వేల కోట్ల అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో రూ.4 లక్షల కోట్ల అప్పులు చేశామని చెప్పుకొచ్చారు. గోరంతను కొండత చేసి గ్లోబల్స్ ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని హరీష్ మండిపడ్డారు. ఆదాయాన్ని సమకూర్చడంలో కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉందని.. హామీలను నెరవేర్చడమం పెద్ద సమస్యే కాదని ఎన్నికల ముందు భట్టి విక్రమార్క చెప్పారని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చాక ఏడాది అయింది హామీలు నెరవేర్చమని అడిగితే అప్పుల పేరు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ఏడు లక్షల కోట్లు అని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం అంతా తప్పు అని సభ ద్వారా చెబుతున్నట్లు మాజీ మంత్రి తెలిపారు.అయితే హరీష్ రావు వ్యాఖ్యలపై మంత్రి భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను బీఆర్ఎస్ తప్పువదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. అప్పులపై చర్చ జరగాలనే శ్వేతపత్రం విడుదల చేశామన్నారు. "అప్పులపై చర్చకు మేం సిద్ధం.. బీఆర్ఎస్ సిద్ధమా?" భట్టి సవాల్ విసరగా.. అందుకు మాజీ మంత్రి హరీష్ రావు సై అన్నారు. భట్టి సవాల్‌ను స్వీకరిస్తున్నామని.. అప్పులపై చర్చకు సిద్ధమని హరీష్ రావు ప్రకటించారు. మరోవైపు రేవంత్ ప్రభుత్వంపై తాము ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్ అనుమతించాలని సభలో హరీష్ రావు కోరారు. ఇప్పటికిప్పుడు అప్పులపై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. సమావేశాలు ముగిసేలోపైనా అప్పులపై చర్చించాలని పట్టుబడ్డారు. ప్రభుత్వం చెప్తున్న అప్పులకు, వాస్తవ అప్పులకు తేడా ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌పై భట్టి మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ సభ్యులా మాపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చేది. బీఏసీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. గడిచిన పదేళ్లు బీఏసీ ఎలా నిర్వహించారో మర్చిపోయారా? గతంలో పాటించిన నిబంధనలే ఇప్పుడూ పాటించాలి కదా ఎవరైనా రూల్స్ బుక్ ప్రకారమే నడవాలి" అని మంత్రి భట్టి వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక విధ్వంసం చేసిన బీఆర్ఎస్ నేతలు నీతులు మాట్లాడడం ఏంటి? అని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు ఉ

న్నాయని.. ఆ బిల్లులు పెండింగ్‌లో పెట్టింది బీఆర్ఎస్ అని వ్యాఖ్యలు చేశారు. 40 వేల కోట్ల రూపాయలు బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిందని తెలిపారు. ప్రతి గింజా తామే కొంటామని సివిల్ సప్లయ్‌లో 18 వేల కోట్ల బకాయిలు పెట్టారన్నారు. హరీష్ రావుకు ఎప్పుడు నిజాలు మాట్లాడే అలవాటు లేదని.. హరీష్ రావు అబద్ధాలు చెబితే అలవాటులో పొరపాటు అనుకున్నామన్నారు. శాసనసభ వ్యవహారాల మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కూడా అబద్ధాలు మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. " అప్పుల విషయంలో ప్రభుత్వం చాలా క్లారిటీగా ఉంది. చేసిన అప్పులను దాచే పరిస్థితి లేదు. నిజాలు చెప్తే ప్రివిలేజ్ మోషన్ అంటే ఊరుకోవాలా? ప్రతి ఆరు నెలలకు ఒకసారి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మైండ్ పోతుంది. ప్రజలు ఎన్నిసార్లు తిరస్కరించిన వాళ్లలో మార్పు రావడం లేదు. అప్పులు ఆస్తుల విషయంలో చర్చించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. హరీష్ రావు సవాళ్లు స్వీకరిస్తున్నాను చర్చకు నేను రెడీ" అని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల చొక్కాలు, చేతులకు బేడీలతో అసెంబ్లీకి వచ్చారు. లగచర్ల రైతులకు బేడీలు వేసినందుకు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వినూత్నంగా అసెంబ్లీకి వచ్చారు. రైతులకు బేడీలు వేస్తారా అంటూ గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. తెలంగాణ శాసనసభ సమావేశాలు అధికార కాంగ్రెస్ సభ్యులు వర్సెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులుగా కొనసాగుతున్నాయి. వికారాబాద్ జిల్లా లగచర్లలో రైతుల అరెస్ట్ ఘటనపై సభలో చర్చకు బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. చర్చకు బీఆర్ఎస్ ఇచ్చిన పిటిషన్ ను స్పీకర్ ప్రసాద్ కుమార్ తోసిపుచ్చారు. మరోవైపు వాయిదా తీర్మానాల కోసం బీజేపీ, బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేసినా ప్రయోజనం లేకపోయింది. విపక్షాల నిరసనల మధ్య తెలంగాణ అసెంబ్లీ 3 కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులతో పాటు యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లులను రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. విపక్ష సభ్యులు లగచర్లలో రైతుల చేతికి సంకెళ్లు వేయడం దారుణమంటూ విపక్షాలు గగ్గోలు చేస్తుండగా నిరసనల మధ్య మూడు బిల్లులకు ఆమోదం లభించింది. చర్చ జరపకుండా బిల్లులను ఆమోదించడంపై విపక్షాలు నిరసన వ్యక్తం చేశాయి. అనంతరం రాష్ట్రంలో పర్యాటక రంగంలో చేయాల్సిన మార్పులు, నూతన విధానంపై కొంతసేపు చర్చ జరగగా.. తెలంగాణ అసెంబ్లీ బుధవారానికి వాయిదా పడింది. మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వచ్చిన బాధలు ఎవరికీ రావద్దని ఏకంగా మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం అసెంబ్లీ లాబీలో మంత్రి సీతక్క ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. అది కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి కావడం గమనార్హం. తెలంగాణ అసెంబ్లీ మంగళవారం ప్రారంభమైంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఇతర పార్టీల ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చారు. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాత్రం ఇంకా రాలేదని అందరూ అనుకుంటుండగా, కొందరు చేతులకు బేడీలు ధరించి ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం అంటూ నినాదాలు చేస్తూ వస్తున్నారు. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ తరహాలో వస్తుంటే కేటీఆర్, హరీష్ రావులు కూడా అదే తరహాలో వస్తారంటూ.. అందరూ ఎదురుచూపుల్లో ఉండగా, ఆ ఇద్దరు మాత్రం సాఫీగా వచ్చారు. అంతేకాదు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ బ్లాక్ షర్ట్స్ ధరించి రావడం విశేషం. ఈ విషయంపై మీడియా కూడా అంతగా దృష్టి సారించని సమయంలో మంత్రి సీతక్క అసెంబ్లీ లాబీ వద్దకు వచ్చారు. సీతక్క మాట్లాడుతూ.. కేటీఆర్, హరీష్ రావులు తమ చేతులకు బేడీలు వేసుకోకుండా, కేవలం ఆ పార్టీ ఎమ్మెల్యేలకు బేడీలు వేయించి నిరసన వ్యక్తం చేయడం చూసి ఆశ్చర్యపోయినట్లు తెలిపారు. ఈ వ్యవహారంతోనే కేటీఆర్, హరీష్ రావుల దొరతనం మరోసారి బయటపడిందన్నారు. నిరసన వ్యక్తం చేయడంలోనూ బీఆర్ఎస్ నేతలో సమానత్వం లేదని, తమ దురహంకారాన్ని కేటీఆర్, హరీష్ లు బయట పెట్టారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కనీసం 10 సార్లు బేడీలు వేశారని, అప్పుడు అధికారుల మీద చర్యలు లేవన్నారు. ప్రస్తుతం రైతుకు బేడీలు వేసిన అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసి చర్యలు కూడా తీసుకున్నారన్నారు. ఆమాత్రం కూడా తెలియకుండా బీఆర్ఎస్ ఉనికిని కాపాడుకునేందుకు తెగ తాపత్రయ పడుతుందంటూ మంత్రి సీతక్క అన్నారు. ఇలా మంత్రి సీతక్క చెప్పగానే, మీడియా లాబీలోని ప్రతినిధులు ఔను నిజమే కదా, మనం గమనించలేక పోయామేనంటూ చర్చించుకోవడం విశేషం. మొత్తం మీద సీతక్క చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.

ఇళ్లు కూల్చారు సరే... మరీ ఇఎంఐలు ఎవరు కడతారు?

మొదటి పేజీ తరువాయి...

బ్యాంకు సాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పదోవపట్టిస్తున్నారు..? సభను తప్పదోవ పట్టిస్తే అవసరమైతే ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెడుతాం అని కవిత హెచ్చరించారు. మూసీ నదిగర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతుందన్నారు. కానీ హృదయవిదారకమైన వీడియోలను చూస్తే ప్రభుత్వం చెబుతున్నది అవసస్తవమని స్పష్టమవుతుందని అన్నారు. ఆ 309 కుటుంబాలు సమ్మతిస్తూ ఏవైనా పత్రాలపై సంతకాలు చేసి ఉంటే అవి సభకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 181 కుటుంబాలు తామంతట తామే కూల్చేసుకొని వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని, ఇది వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉందన్నారు. మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత సూచించారు.

లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

మొదటి పేజీ తరువాయి...

చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. అసలు జమిలి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్న చర్చ పెద్దయెత్తున జరుగుతున్నది. జమిలి ఎన్నికలకు అపాయింటెడ్ తేదీగా లోక్‌సభ తొలిసారి సమావేశమైన రోజును గుర్తించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది. ఈ లెక్కన ఈ లోక్‌సభ తొలి సమావేశం గత జూన్ 24న జరిగింది. అంటే లోక్‌సభ కాలపరిమితి తీరిపోయే నాటికి అంటే జూన్ 24, 2029లోపు జమిలి ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. దీన్ని విశ్లేషిస్తే, 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎన్డీయే కూటమిలో మిత్రపక్షంగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు కూడా జమిలి ఎన్నికలు 2029లోనే అంటూ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. అలాగే, తన పూర్తి పదవీకాలాన్ని వదులుకోవడానికి ప్రధాని మోదీ సిద్ధంగా లేరని, ఈ క్రమంలో 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని మరికొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, 2027లో, 2028లో కూడా జమిలి ఎన్నికల నిర్వహణను కొట్టిపారేయలేమని, బిల్లు చట్టంగా మారాక, ఇది అంత కష్టతరమైన పనేమీకాదని మరికొందరు వాదిస్తున్నారు. ఇదిలాఉండగా.. సాధారణ ఎన్నికలు జరిగిన తర్వాత సమావేశమయ్యే తొలి లోక్‌సభ సమావేశంలో జమిలి బిల్లును రాష్ట్రపతి నోటిఫై చేయాలని, ఆ రోజును అపాయింటెడ్ డేగా తీసుకొంటే.. ఆ తర్వాత ఐదేండ్లకు జమిలి ఎన్నికలు నిర్వహిస్తారన్న వాదనను కూడా కొందరు తెరమీదకు తీసుకొస్తున్నారు. ఇదేజరిగితే, జమిలి ఎన్నికలు 2034లోనే జరుగొచ్చని ఇంకొందరు అభిప్రాయపడుతున్నారు.

ఉత్తర్వులను రద్దు చేయండి

గద్వాల బిఆర్ఎస్ డిమాండ్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17(ప్రభాత ఉదయం)జిల్లా కోర్టుకు పూడురు శివారు స్థలాన్ని కేటాయిస్తు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గద్వాల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ మేరకు ఆ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్, నాగర్ దొడ్డి వెంకట్రాములు, బాసు హనుమంతు, మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, మోనేష్, అంగడి బస్వరాజ్ మరి కొందరు నేతలతో కలసి మంగళవారం గద్వాల బార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆర్ రఘురాం రెడ్డి, ఖాజ మైనుద్దీన్ లకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ ప్రభుత్వ హయంలోనే స్థల సేకరణ, నిధుల కేటాయింపు జరిగిందన్నారు. ఈ రోజు మెజారిటీ న్యాయవాదులు ఆ స్థలం వద్దని తీర్మానం చేసి విధులు బహిష్కరణ చేప్పట్టిన నేపథ్యంలో పార్టీలో ఈ విషయమై చర్చించడం జరిగిందన్నారు. తాము కూడా ప్రజలు, కక్షిదారుల కోణంలో ఆలోచించి న్యాయవాదులు చేస్తున్న ఆందోళన న్యాయ బద్ధమైనదిగా భావిస్తున్నామన్నారు. పూడురు వద్ద కేటాయించిన స్థలం రక్షణ, రవాణా, భద్రత పరంగా అనుకూలం కాదన్నారు. జములమ్మ ఉత్సవాలతో ఏర్పడే ట్రాఫిక్ సమస్యతో అందరూ ఇబ్బందులకు లోనవుతారన్నారు. న్యాయవాదులు కోరుతున్నట్టు పిజెపి కాలనీలోనే కోర్టు సముదాయ నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. ప్రధానమైన మూడు వ్యవస్థలు ఒకే చోట ఉండడం వల్ల అధికారులకు కూడా అనుకూలంగా ఉండి సమయం ఆదా అవుతుంది అన్నారు.రాష్ట్ర మంత్రలు, పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తక్షణమే కలగజేసుకుని సమస్యను పరిష్కరించాలని భారత రాష్ట్ర సమితి నాయకులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సుధాకర్, శ్రీకాంత్, సంఘం సురేష్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మన్సూర్, విజయ్ కుమార్, ఇక్బాల్ పాషా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ఘనంగా స్వాగతం పలికిన కెపిహెచ్బి టిడిపి నాయకులు

కూకట్‌పల్లి,డిసెంబర్ 17 (ప్రభాత ఉదయం) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గుడివాడ నియోజకవర్గ ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన తరువాత మొదటిసారి గా తెలంగాణ రాష్ట్రం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి కాలనీకి విచ్చేసిన సందర్భంగా వెనిగండ్ల రాముకి స్థానిక తెలుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జేఎన్టీయూ సర్కిల్ వద్ద ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దిగంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అట్లూరి దీపక్, చెరుకూరి రవి, కంకనంపాటి కృష్ణకిషోర్, ప్రసాద్, కొల్లూరి శ్రీను, మదన్ మోహన్, ఆర్ కె చౌదరి, పవన్ మార్ని, గొంది హేమాద్రి నాయుడు, శివ, అభినవ్ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే ఎంఐఎం ఊరుకోదు

మొదటి పేజీ తరువాయి...

ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు కూడా విడుదల చేయడం లేదు. ఇది బర్నింగ్ ఇష్యూ. దయచేసి అడుగుతున్నా.. సగంలో సగం అయినా నిధులు విడుదల చేయాలి. విద్యార్థుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారు. ఏదో నోట్ చేసుకుంటున్నాం.. అని మంత్రులు చెప్పొద్దు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోవద్దు. తప్పకుండా నిధులు విడుదల చేయండి. ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించడం ప్రభుత్వాల బాధ్యత. నిధులు విడుదల చేయకపోతే ఎంఐఎం పార్టీ ఆందోళనలు చేపడుతుంది. నిరసనలు వ్యక్తం చేస్తాం. అన్ని పార్టీలు మద్దతు పలకాల్సిన అవసరం ఉంది అని ఎమ్మెల్యే ఓవైసీ కోరారు. ఇక ఇదే అంశంపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రయత్నించగా, స్పీకర్ మైక్ ఇవ్వలేదు.

బీఆర్ఎస్‌పై ఆర్థిక శాఖ మంత్రి మాటలు అవాస్తవం: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి...

ద్వారా మంచినీటిని అందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆస్తుల కల్పన చేసింది.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అప్పులు చేసి కమీషన్ల కోసం పంచుకుతిన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. అసలు తాము అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా భట్టి ఏదేదో మాట్లాడుతున్నారు. తమ హయాంలో వడ్లు కొన్నాం.. రంచన్‌గా పైసలు ఇచ్చాం. భట్టి విక్రమార్క వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

అయోధ్యకు శ్రీరామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర

ప్రారంభోత్సవంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్,డిసెంబర్17(ప్రభాత ఉదయం) శ్రీ రామచంద్ర ఆలయంలో శ్రీ శ్రీ మహంత్ రాహుల్ దాస్ మహారాజ్ సంఘం పీఠాధిపతి రామరాజ్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామజన్మభూమికి పాదయాత్ర చేపట్టడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీరామ స్వర్ణపాదుకల పల్లకి పాదయాత్ర భాగ్యనగర్ నుంచి అయోధ్య వరకు ప్రారంభమైంది.ఈ పాదయాత్ర 14 రోజులపాటు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...లోక కళ్యాణార్థం చేపట్టిన ఈ పాదయాత్ర ఆ శ్రీరాముడి దయతో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఇంత మంచి మహత్కార్యంలో తనను భాగస్వామ్య చేయడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు.పల్లకిలో స్వామివారి

స్వర్ణపాదుకలను తీసుకెళ్లి సమర్పించడం గొప్ప కార్యక్రమం అని వివరించారు.14 రోజుల పాదుకల పల్లకి పాదయాత్రను తొలిసారిగా చేపడుతున్న నేపథ్యంలో ఈ దైవకార్యాన్ని విజయవంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు చొరవ చూపిన రామ రాజ్యం ఫౌండేషన్,రామరాజ్యం సెంట్రల్ ట్రస్ట్ ను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ దీక్ష స్వాములు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దొడ్డి దొరిన వరి ధాన్యం తరలింపు

అక్కడి వడ్లను ఇక్కడ విక్రయిస్తున్న వైనం

గద్వాల ప్రతినిధి, డిసెంబర్ 17(ప్రభాత ఉదయం)కర్ణాటకలో వరి ధాన్యాన్నికి సరైన ధర లేకపోవడంతో తెలంగాణలో విక్రయించేందుకు అక్రమార్కులు, మిల్లర్లు దొడ్డిదారిన వరి ధాన్యాన్ని తరలించి విక్రయాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే అనేక కారణాలతో ఇక్కడి రైతాంగం పండించిన వరి ధాన్యం నిల్వ ఉండటంతో ఆందోళన చెందుతున్న ఇక్కడి రైతాంగం.... కర్ణాటక వడ్లను కొనుగోలు చేస్తుండటంతో ఆందోళనకు గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రైతాంగం పండించిన వరి ధాన్యాన్ని విక్రయించేందుకు ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటాకు రూ.2,320 మరియు రూ.500 భోనస్ ప్రకటించింది. ఇటీవల కర్ణాటక మార్కెట్ లో వడ్లకు తక్కువ ధర లభించడంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు కర్ణాటక రాష్ట్రం నుంచి వరి ధాన్యాన్ని తీసుకొచ్చేందుకు అక్రమార్కులు అడ్డదారులు తొక్కుతున్నట్లు ప్రధాన ఆరోపణలు. వాస్తవంగా కర్ణాటక రాష్ట్రం నుంచి తెలంగాణలోని గద్వాల జిల్లాకు వస్తున్న వడ్లను అరికట్టేందుకు గట్టు, కేటిదొడ్డి మండలాలో నందిన్నె, బలిగెర చెక్ పోస్టులో వ్యవసాయ అధికారులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలి. ఈ రెండు చెక్ పోస్టుల వద్ద అధికారుల నిఘా ఉండటంతో అక్రమార్కులు చింతలకుంట, ఇర్కిచేడు, వడ్లందొడ్డి, నందిన్నె, పాగుంట, చమాన్ ఖాన్ దొడ్డి, తదితర గ్రామాల మీదుగా గద్వాల జిల్లాలోకి ప్రవేశించి కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సరిహద్దులో వడ్ల కొనుగోలు సెంటర్ ల

అధికారుల నిఘా తక్కువగా ఉండటంతో సెంటర్ల నిర్వాహకులతో ముందస్తుగా ఒప్పందాలు కుదుర్చుకోవడంతో కర్ణాటక వడ్లను నేరుగా సెంటర్లకు తెప్పిస్తున్నారని ఇక్కడి రైతులు ఆరోపిస్తున్నారు. ఇదీ ఇలా ఉండగా నెలరోజులైన కేటిదొడ్డి, గట్టు మండలాల పరిధిలోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని వరి పొల్లాలు, కల్లాల వద్ద నిల్వ ఉన్నాయని, కూలీలు, గోనె సంచుల కొరత ఉందని సెంటర్ నిర్వాహకులు కొనుగోలు చేయడం లేదని సోంపురం, చింతలకుంట, యర్సన్ దొడ్డి రైతులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ముందుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలంటే సంబంధిత ఎఈఓల ద్వారా రసీదులు తప్పక తీసుకొని తహ శీల్దార్ వద్ద సంతకాలు చేసుకున్న తర్వాత ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొన్నాలి. కానీ అలాంటి నియమ నిబంధనలు తుంగలో తొక్కి అడ్డగోలుగా కర్ణాట కలో కొనుగోలు చేసిన వరి ధాన్యం అక్కడి వ్యాపారులు ఈ ప్రాంతంలో ఉన్న కొందరిని ఆసరా చేసుకొని అడ్డగోలుగా విక్రయాలు చేస్తునట్లు పుకార్లు వెల్లువెత్తు తున్నాయి. గట్టు, కేటిదొడ్డి మండలాలోని రైస్ మిల్లులకు గత వారం రోజుల నుంచి ట్రాక్టర్ల ద్వారా కర్ణాటక వరి ధాన్యాన్ని గుట్టు చప్పుడుగా విక్రయిస్తునట్లు సమాచారం. ప్రభుత్వం కేటాయించిన రైస్ మిల్లుల యాజమాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకుల నుంచి అడ్వాన్స్ గా టోకేన్లు పేరిట అనుమతులు పొంది విక్రయాలు చేస్తున్నట్లు జోరుగా చర్చ జరుగుతుంది. దీనికి సంబంధించి అధికారులు సమాధానం చెప్పలేక దాట వేస్తున్నారు. సరిహద్దులో భారీగా అక్రమాలు జరుగుతున్న జిల్లా యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గద్వాల జిల్లా రైతులు ఆరోపిస్తున్నారు.

సీఎం కప్ రాష్ట్ర స్థాయికి ఎంపిక

గద్వాల జిల్లా ప్రతినిధి , డిసెంబర్17(ప్రభాత ఉదయం) కేంద్రంలో సీఎం కప్ రాష్ట్రస్థాయి ఎంపిక జరిగింది. ఇందులో మల్దకల్ మండలం కుర్తిరావుల చెరువు గ్రామానికి చెందిన బోల్లెద్దుల అమూల్య కోకో విభాగంలో మొదటి స్థాయి గెలుపొంది రాష్ట్రస్థాయికి సీఎంకు కప్పు కొరకు ఎంపిక కావడం జరిగింది. బోల్లెద్దుల అమూల్య కొత్తకోట గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. సీఎం కప్ రాష్ట్ర స్థాయికి అమూల్య ఎంపిక కావడం పట్ల మండల గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఏఓ సురేష్ పీఏటి మెమెంటో, ధ్రువ పత్రం అందజేశారు. తల్లిదండ్రులు ఈదన్నా ఎలిశమ్మ అక్క బోల్లెద్దుల అంకిత కు శుభాకాంక్షలు తెలియజేశారు.

సర్టిఫికెట్ అందుకుంటున్న అమూల్య

బీజేపీ బలోపేతానికి బూత్ కమిటీలను పూర్తి చేయాలి

సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి శ్రమించాలి..

రాజేంద్రనగర్ బీజేపీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్,డిసెంబర్17(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు శ్రమించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవులపల్లి డివిజన్ బీజేపీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర బీజేపీ నాయకులు నూతన బూత్ కమిటీ సంస్థాగత ఎన్నికలు ఇంచార్జ్ ప్రేమేందర్ రెడ్డితో కలిసి తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలో బీజేపీ పార్టీ బలంగా ఉందన్నారు.అయితే పార్టీ అధిష్ఠానం నిర్ణయించిన మేరకు ఈనెల 25వ తేదీలోపు సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని సూచించారు.వీలైనంత త్వరగా చొరవతో సభ్యత్వ నమోదు పూర్తి చేసేలా చూడాలని కోరారు.బూత్ కమిటీలను పటిష్టం చేయడం వల్ల బీజేపీ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ఎదురయ్యే సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా చూడాలన్నారు. సంస్థాగతంగా బలంగా ఉన్నప్పుడే ఎన్నికలలో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. బూత్‌స్థాయి నుంచే పార్టీని బలోపేతం చేస్తే వచ్చి ఎన్నికల్లో గెలుపు సాధ్యమవుతుందన్నారు.పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం లభిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, కొలన్ శంకర్ రెడ్డి,ప్రభాకర్,మల్లారెడ్డి, కొమరయ్య,జోగి రవి,దేవేందర్ రెడ్డి,పాపయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి నూతన కార్యవర్గం

పద్మశాలీల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తాం

రాష్ట్ర నూతన కార్యవర్గ అధ్యక్షులు వల్లకటి రాజ్ కుమార్

రాజేంద్రనగర్,డిసెంబర్17(ప్రభాత ఉదయం) రాష్ట్రంలో పద్మశాలీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని,వారి పురోగాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం కృషి చేస్తుందని కార్యవర్గం అధ్యక్షులు వల్లకటి రాజ్ కుమార్ అన్నారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సికింద్రాబాద్ హరిహర కళాభవనంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వల్లకటి రాజకుమార్,కార్యనిర్వాహక అధ్యక్షులు మచ్చ సుధాకర్ రావు,ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ,కార్యదర్శులు కాశిగారి యాదగిరి,మునగపాటి వెంకటేశ్వర్లు,కార్యనిర్వాహక కార్యదర్శి దొంత రాజులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ...పద్మశాలీల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ పని చేస్తుందని అన్నారు.ఎప్పటికప్పుడు తెలంగాణ ప్రభుత్వం దృష్టికి పద్మశాలీల సమస్యలను తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు.పద్మశాలీలందరూ ఐక్యంగా ఉండి వారి హక్కుల సాధన కోసం పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పద్మశాలీలను అన్ని రంగాల్లో ముందుకు సాగేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

రచయిత, నటుడు డాక్టర్ వేము వందనంను సన్మానించిన పెన్షనర్లు

రాజేంద్రనగర్, డిసెంబర్17(ప్రభాత ఉదయం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధనేతర పెన్షనర్స్ అసోసియేషన్ మంగళ వారం పెన్షనర్స్ డే సందర్భంగ వేడుకలను విశ్వ విద్యాలయ ఈఈఐ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ విశ్వ విద్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేసి విరమణ చేసిన భవాని కాలనీకి చెందిన రచయిత, నటుడు డాక్టర్ వేము వందనంకి పెన్షనర్స్ అసోసియేషన్ ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందచేశారు.. ఇది 88 వఅవార్డుగా డా వేము ఆనందం వ్యక్తంచేస్తూ, అసోసియేషన్ కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జ్ఞాపికను అందజేస్తున్న అసోసియేషన్ కమిటీ సభ్యులు టి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు, ఎస్ పెంటయ్య గౌ అధ్యక్షులు, సిహెచ్ పెంటారెడ్డి, ప్రధాన కార్యదర్శి,ఎ వెంకటేశ్వర రావు,సలహాదారు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అండ

శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి,డిసెంబర్ 17 (ప్రభాత ఉదయం) అనారోగ్యానికి గురైన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ లో నివాసం ఉంటున్న మధు గౌడ్ చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. మంగళవారం వారికి మంజూరైన (52,500/-) చెక్కును నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి భాదిత కుటుంబ సభ్యులకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పాక యాదగిరి, మల్లేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల్లోపరాన్న జీవుల ప్రభావాన్ని నివారించడానికి

శాస్త్రవేత్తలు కృషి చేయాలి

పశు వైద్య విశ్వవిద్యాలయం వీసీ ఘోష్

ఆ దిశగా శాస్త్రవేత్తలు,పరిశోధకులు పని చేయాలి..

రాజేంద్రనగర్,డిసెంబర్17(ప్రభాత ఉదయం) పశువులలో పరాన్న జీవుల వల్ల కలిగే నష్టం రైతులకు ఎంతో బాధ కలిగిస్తుందని పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవి ద్యాలయం ఉపకులపతి,పశుసంవర్ధకపాడి పరిశ్రమ, మత్స్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సభ్యసాచి ఘోష్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పీవీ నరసింహా రావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయంలో రాజేంద్రనగర్ పశు వైద్య కళాశాల,పరాన్న జీవశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో పశువులలో పరాన్న జీవుల ప్రభావంపై మూడు రోజుల సదస్సును ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పరాన్న జీవుల ప్రభావాన్ని నివారించడా నికి శాస్త్రవేత్తలు,పశు వైద్యులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.రైతు సోదరులను,పెంపుడు జంతువుల యజమానులను ఆదుకోవాలని సూచించారు. పరిశోధనల ద్వారా పరాన్న జీవుల నివారణకు నూతనంగా ఆవిష్కృతమైన మందులను,యాజమాన్య పద్ధతులను విశ్వ విద్యాలయం విస్తరణ విభాగం ద్వారా పశు వైద్యులకు రైతులకు

సదస్సులో మాట్లాడుతున్న ఉపకులపతి ఘోష్

చేరేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిఏఆర్ పూర్వ డిడిజి కే ఎమ్ఎల్ పాతక్ జీవన సాఫల్య పురస్కారం అందుకున్నారు. వివిధ విభాగాలలో అపూర్వ ప్రతిభ కనబరిచిన అధ్యాపకులకు విద్యార్థులకు పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ డీన్ సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఉదయ్ కుమార్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ చీఫ్ విజయ్ కుమార్,బెహరా పీవీ నరసింహారావు, తెలంగాణ రాష్ట్ర పశు వైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్చంద్ర రాజేంద్రనగర్ పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధురి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ వెటర్నరీ పర్సోటోలజీ అధ్యక్షులు డాక్టర్ శంకరన్,కార్యదర్శి డాక్టర్ అనీష్ యాదవ్,విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ హరికృష్ణ,విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రోజులు దగ్గరపడ్డాయి..

సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్తారు

రాజేంద్రనగర్, డిసెంబర్ 17 (ప్రభాత ఉదయం) రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన చేపట్టాక అభివృద్ధి గాడి తప్పిందని రాజేంద్రనగర్ సర్కిల్ సులేమాన్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ అన్నారు.లగచర్ల ఘటనలో రైతులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు వారు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జమీరుద్దీన్ మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు.ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని వ్యాఖ్యానించారు.త్వరలోనే ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తారని జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో అమీర్,ఖాజా, ఇబ్రహీం,దౌలత్, ఫెరోస్, నజీబ్,ఫయాజ్, మోయిజ్, అబ్దుల్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బి.ఆర్.ఎస్ నాయకులు

రాజేంద్రనగర్ విద్యుత్ 1104 యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

నూతన కార్యవర్గంను సన్మానించిన సభ్యులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

1104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సాయిబాబ రాజేంద్రనగర్ డివిజన్ విద్యుత్ 1104 యూనియన్ అధ్యక్షులుగా శ్రీహరి, కార్యదర్శిగా అజీమ్

బండ్లగూడ, డిసెంబర్ 17(ప్రభాత ఉదయం) విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 1104 యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సాయిబాబా అన్నారు. మంగళవారం విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం రాజేంద్రనగర్ డివిజన్ ఎన్నికలు మంగళవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ లోని పూర్ణ గార్డెన్ లో జరిగాయి. నూతన అధ్యక్షులుగా శ్రీహరి, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అజీమ్, వర్కింగ్



రెండోసారి ఎన్నికైన అధ్యక్షులు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి అజీమ్ లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబ

ప్రెసిడెంట్ గా డి శ్రీను, అడిషనల్ సెక్రటరీగా రమణ లో ఎన్నికయ్యా రు. ఈ ఎన్నికలు రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి జి సాయిబాబా ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ...1104 యూనియన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారాల కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ ప్రస్తుత కార్యవర్గం బాగా పని చేసిందని రాబోయే మూడేళ్లలో ఇదేవిధంగా పనిచేసే ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. యాజమాన్యం అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యల ను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్కం యూనియన్ ప్రెసిడెంట్ ఏ వేణు, సలహాదారుడు జనార్దన్ రెడ్డి, అడిషనల్ సెక్రటరీ ఎం భాస్కర్ రెడ్డి, రీజినల్ సెక్రటరీ సుజత్ హుస్సేన్, రీజనల్ సెక్రటరీ లక్ష్మీనారాయణ గౌడ్, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ శెట్టి శేషయ్య, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జీవి బాబురావు, కంపెనీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

చెరువుల వద్ద గతంలో నిర్మించిన ఇండ్లను కూల్చబోము

భవిష్యత్తులో చెరువులు, కుంటలు, నాలాలుగాని ఆక్రమించి నిర్మించే కట్టడాలను ఉపేక్షించే ప్రసక్తే లేదు...

కూకట్‌పల్లి కాముని చెరువుని పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్...

కూకట్‌పల్లి,డిసెంబర్ 17 (ప్రభాత ఉదయం) చెరువులు కుంటలు నలాల వద్ద అక్రమంగా నిర్మించి నివాసముంటున్న ఇండ్లను కూల్చబమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. కూకట్ పల్లి కాముని చెరువుని హెచ్ఎండిఏ అధికారులతో కలిసి మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. కూకట్ పల్లి మూసాపేట పరిధిలో ఉన్న కాముని చెరువుని హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో హెచ్ఎండిఏ అధికారులు హైడ్రా అధికారులు ఈ చెరువుని పరిశీలించారు. అక్కడ ఉన్న ఆటంకాల్ని తొలగించడానికి హైడ్రా సహకారం కావాలని హెచ్ఎండిఏ అధికారులు అడగటంతో ఆయన కాముని చెరువుని పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ గతంలో అక్రమంగా నిర్మించిన, సక్రమంగా నిర్మించిన నిర్మించి నివాసం ఉంటున్న పేదలని కదిలించబోమని, భవిష్యత్తులో చెరువులు గాని కుంటలను గాని నాలాలు గాని ఆక్రమించి నిర్మించే కట్టడాలను వారు ఎంత పెద్దవారైనా, చిన్నవారైనా కూల్చివేస్తామని ఇప్పటికే ఇక్కడ చెరువుని అనుకోని నిర్మించిన కట్టడాలని కదిలించబోమని ఆయన చెప్పారు. దీంతో స్థానికులంతా ఇప్పటివరకు భయభ్రాంతులకు గురై ఎప్పుడు హైడ్రా కులుస్తుందో అన్న భయంతో ఉన్న స్థానికులు రంగనాథ్ హామీ ఇవ్వడంతో స్థానికులు హైడ్రా కమిషనర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న బి.ఆర్.ఎస్ నాయకులు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

కొత్తకోట, డిసెంబర్ 17(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక బి ఆర్ఎస్ నాయకులు మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందిస్తూ కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా. రైతన్నలపై అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్పీలకు పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలి

కొత్తకోట, డిసెంబర్ 17(ప్రభాత ఉదయం) మున్సిపల్ పరిధిలో ఆర్పీలుగా పనిచేస్తున్న కార్మికులకు గత ఎనిమిది నెలల నుండి పెండింగ్లో ఉన్నావేతనాలను విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తకోట మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ కు వినతి పత్రం ఇస్తూ ఈ సందర్భంగా నిక్సన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోకొనసాగుతున్న ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనము నెలకు 26,వేల రూపాయలు అమలు చేయాలని వేతనాలు ఆర్పీ ఖాతాలో నేరుగా జమ చేయాలని ఆయనప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని సాధారణ మరణము 10,లక్షలు ఇవ్వాలని ఈఎస్ఐ కార్డులు, ప్రభుత్వ పరంగా ఐడి కార్డులు ఇవ్వాలని సంవత్సరానికి రెండు డ్రెస్ కోడలు కేటాయించాలని అన్నారు. ప్రభుత్వం అప్పజెప్పిన 18,పనులను చేస్తున్నారని పనికి తగ్గ వేతనాలు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఆర్పీల సంఘం జిల్లా కార్యదర్శి లావణ్య, జగదీశ్వర్ రెడ్డి, జలజ ,యాస్మిన్ ఖాతున్అంజుం, పద్మ,స్వప్న, సౌజన్య, కేలక్ష్మి,సుజాత, సోని తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

మల్కాజిగిరి, డిసెంబర్ 17(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని శాసనసభలోని తన ఛాంబర్ లో కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని, ఇప్పుడున్న కార్యాలయం బేగంపేట లోని వల్లభ నగర్లో ఉండడంతో ఇబ్బందికరంగా ఉన్నదని, అల్వాల్ ప్రాంతంలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

మౌలాలి, వినాయక్ నగర్ గౌతమ్ నగర్ డివిజన్లలో ఆధినంగా బస్సు సర్వీసులు పెంచాలి

మల్కాజిగిరి, డిసెంబర్ 17(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర బి.సి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ ని శాసనసభలోని తన ఛాంబర్లో కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిశారు. హైదరాబాద్ నగరంలోని నలుమూలలకు వెళ్లేందుకు సౌకర్యంగా మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని మచ్చ బొల్లారం, మౌలాలి,వినాయక్ నగర్ గౌతమ్ నగర్ డివిజన్లలో ఆధానంగా బస్సు రూట్లను పెంచాలని అన్ని డివిజన్లలో మరిన్ని బస్సు షెల్టర్లను కూడా ఏర్పాటు చేయాలని మంత్రి ని కోరిన ఎమ్మెల్యే.

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన వారిని ఎంపిక చేయాలి

జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17(ప్రభాత ఉదయం) ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండలాల ప్రత్యేక అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను సర్వేయర్లు ఇంటింటికి తిరిగి సక్రమంగా మొబైల్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు ఈ నెలాఖరులోగా వందకు వంద శాతం సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 7674961606కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ తెలియజేశారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ పరిధిలోని వార్డ్ అధికారిని, గ్రామాలలో ఉండేవారు పంచాయితీ కార్యదర్శిని సంప్రదించి సందేహాలు నివృత్తి తీసుకోవచ్చని అన్నారు. ముందుగా సమగ్ర ఇంటింటి సర్వే, గ్రూప్-%××% పరీక్షలు విజయవంతంగా నిర్వహించి నందుకు అధికారులను కలెక్టర్ అభినందించారు.

స్టార్ హాస్పిటల్స్ విప్లవాత్మక విజయం

54 ఏళ్ల రోగికి ఒకే సమయంలో విజయవంతంగా కాలేయం, కిడ్నీ మార్పిడి

హైదరాబాద్, డిసెంబర్ 17(ప్రభాత ఉదయం) హైదరాబాద్ లోని స్టార్ హాస్పిటల్స్ ఒక విప్లవాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. కాలేయం, కిడ్నీ వైఫల్యం, అధిక రక్తపోటు, మధుమేహం, హెపటైటిస్ బి ఇన్ఫెక్షన్ వంటి అనేకమైన తీవ్ర అనారోగ్య సమస్యలతో 8 సంవత్సరాలుగా బాధపడుతున్న ఒంగోలుకి చెందిన వ్యాపారవేత్త అయినా 54 సంవత్సరాల రామారావు కి ఒకే సమయంలో కాలేయం , కిడ్నీ మార్పిడిని విజయవంతంగా నిర్వహించింది.ఈ సంక్లిష్టమైన అత్యంత సమస్యాత్మక చికిత్సా విధానం ఆసుపత్రి వైద్యులు అసాధారణ వైద్య నైపుణ్యం, అత్యాధునిక సౌకర్యాలకు నిదర్శనంగా నిలుస్తుంది. ఈ రోగికి హెపటైటిస్ బి కారణంగా కాలేయ సిర్రోసిస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది . అతని పరిస్థితి కాలక్రమేణా క్షీణించింది, శరీరంలో నీటి నిలుపుదల (ఆసిటెస్) , కిడ్నీ వైఫల్యం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసింది. అతను తీవ్ర ఇన్ఫెక్షన్, తక్కువ రక్తపోటు, హెపాటిక్ కోమా మరియు కాలేయం , కిడ్నీ వైఫల్యం కారణంగా రక్తంలో విషపదార్థాలు పేరుకుపోవడంతో స్టార్ హాస్పిటల్స్ హెపటాలజీ, కాలేయ మార్పిడి విభాగంలో చేర్పబడ్డాడు. అటువంటి పరిస్థితిలో రోగిని %×జఖ%లో జాగ్రత్తగా స్థిరీకరించి తక్షణమే ఒకే సమయంలో కాలేయం, మూత్రపిండాల మార్పిడి చేయకపోతే ఆ వ్యక్తి పరిస్థితి మనుగడకు 10% కంటే తక్కువ అవకాశాలు ఉంటాయి. అటువంటి అత్యవసర పరిస్థితిలో అనుకూలమైన దాత అవయవాలు లభ్యమవడం భారతదేశంలో చాలా కష్టం, అందులో ఇక్కడ కెడవరిక్ అవయవ దానం ఇంకా అరుదు.

కుటుంబం నిస్వార్థమైన సహకారం...

రోగి కుటుంబ సభ్యుల నిస్వార్థమైన సహకారం ఈ అసాధారణ చికిత్సని సాధ్యం చేసింది. ఈ క్లిష్టమైన పరిస్థితులలో, రోగి భార్య కిడ్నీని దానం చేసింది, అతని కుమారుడు తన కాలేయంలో కొంత భాగాన్ని దానం చేశాడు, ఇది క్లిష్ట సమయంలో కుటుంబ మద్దతుకు ఉదాహరణ. సంక్లిష్ట శస్త్రచికిత్స 12 గంటలపాటు కొనసాగింది, దీనిలో కాలేయం , కిడ్నీ దాతలు , రోగికి పక్కపక్కనే ఉన్న ఆపరేషన్ థియేటర్లలో దాదాపు ఏకకాలంలో శస్త్రచికిత్సలు జరిగాయి. ఇద్దరు దాతలు ఒక వారంలో పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారు. వారి నిస్వార్థమైన చర్యకు ధన్యవాదాలు, రోగి కూడా సజావుగా ఏ అవాంతరాలు లేకుండా సాఫీగా కోలుకుని ఇప్పుడు కొత్త జీవితాన్ని పొందారు.

వైద్య నిపుణులు వారి అనుభవాలు

స్టార్ లివర్ ఇన్స్టిట్యూట్‌లోని డైరెక్టర్ ,లీడ్ సర్జన్ డాక్టర్. మెట్టు శ్రీనివాస్ రెడ్డి... ఈ కేసు యొక్క క్లిష్టతను నొక్కి చెప్పారు: అయన మాట్లాడుతూ "మల్టీ-ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్

మాట్లాడుతున్న ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తి కుటుంబ సభ్యులు

అనేది సంక్లిష్టమైన శస్త్రచికిత్సా ప్రక్రియ. ఇద్దరు కుటుంబ దాతలను ఉపయోగించి తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న రోగిలో విజయవంతంగా నిర్వహించాలంటే, ప్రపంచవ్యాప్తంగా చాలా తక్కువ కేంద్రాలు మాత్రమే కలిగి ఉన్న సాంకేతిక నైపుణ్యం మరియు లాజిస్టిక్ కోఆర్డినేషన్ అవసరం. సంక్లిష్ట శస్త్రచికిత్సలో హెపటాలజీ, కాలేయ మార్పిడి, నెఫ్రాలజీ, కిడ్నీ మార్పిడి, అనస్థీషియా, క్రిటికల్ కేర్, పల్మోనాలజీ మరియు నర్సింగ్ సిబ్బందికి చెందిన 50 మంది సభ్యులతో కూడిన ఇంటర్ డిసిప్లినరీ బృందం, ఆపరేటింగ్ థియేటర్ మరియు ఇంటెన్సివ్ కేర్‌లో సజావుగా పనిచేసి రోగి విజయం సాధించడానికి కృషి చేసింది. అటువంటి కేసులు నైపుణ్యం కలిగిన బృందం మరియు అధునాతన సౌకర్యాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతున్నాయని" అన్నారు.

హెపటాలజీ %ఉ% ట్రాన్స్‌ప్లాంట్ హెపటాలజీకి క్లినికల్ లీడ్ కన్సల్టెంట్ డాక్టర్ గోలమారి శ్రీనివాస రెడ్డి , రోగికి చికిత్స అందించటంలో వున్న సంక్లిష్టతలను వివరించారు: "ఇన్‌ఫెక్షన్‌తో సంక్లిష్టంగా ఉన్నప్పుడు తీవ్రమైన కాలేయ సిర్రోసిస్ మరియు కిడ్నీ వైఫల్యం తక్షణమే చికిత్స చేయకపోతే ప్రాణాంతక కలయిక కావచ్చు. అటువంటి రోగులకు ప్రత్యేక కాలేయ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో అవయవ పనితీరుకు మద్దతు ఇవ్వడం, ఇన్ఫెక్షన్ చికిత్స మరియు కోలుకోవడం కోసం జాగ్రత్తగా చూసుకోవడం అవసరం. ఈ కేసు హెపటైటిస్ బి ఇన్ఫెక్షన్ కోసం స్క్రీనింగ్ మరియు టీకా యొక్క ప్రాముఖ్యతను కూడా ప్రధానంగా తెలియజేస్తుంది, ఇది ఈ రోగిలో మొత్తం వ్యాధి ప్రక్రియను ప్రారంభించింది.

స్టార్ హాస్పిటల్స్‌లో నెఫ్రాలజీ %ఉ% రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్ కిడ్నీ మార్పిడి యొక్క ఆవశ్యకతను తెలియపరిచారు: "రోగి యొక్క ప్రస్తుత కొమొర్బిడిటీలను బట్టి, మిగిలిన మూత్రపిండాల పనితీరు గణనీయంగా క్షీణించింది. మూత్రపిండ మార్పిడి లేకుండా, రోగికి ప్రత్యామ్నాయంగా

ఆపరేషన్ చేయించుకున్న రామారావుతో కేక్ కట్ చేస్తున్న వైద్యులు

ప్రతి రోజు డయాలసిస్ అవసరమవుతుంది, కాలేయ మార్పిడి తర్వాత కూడా. స్థిరమైన రికవరీ మరియు మెరుగైన జీవన నాణ్యతను నిర్ధారించడానికి ఒకే సమయంలో మార్పిడి చాలా ముఖ్యం. స్టార్ లివర్ ఇన్‌స్టిట్యూట్ యొక్క చీఫ్ మెంటర్ డాక్టర్ రవీంద్రనాథ్ ఈ సదుపాయం యొక్క సామర్థ్యాలు మరియు నైపుణ్యం గురించి ఇలా అన్నారు: "స్టార్ హాస్పిటల్స్‌లో, సమగ్రమైన ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థను అందిస్తున్నందుకు మేము గర్విస్తున్నాము. ఈ అత్యంత క్లిష్టమైన బహుళ అవయవ మార్పిడి యొక్క విజయం మా వైద్య బృందం యొక్క అసమానమైన నైపుణ్యాన్ని , మేము అమలు చేస్తున్న అత్యాధునిక సాంకేతికతను తెలియజేస్తుంది. ఇది సంక్లిష్టమైన మరియు క్లిష్టమైన ఆరోగ్య సంరక్షణ అవసరాలకు స్టార్ హాస్పిటల్స్‌ను విశ్వసించే గమ్యస్థానంగా మార్చింది.

హెల్త్‌కేర్‌లో కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడం

స్టార్ హాస్పిటల్స్ అటువంటి సంక్లిష్ట ప్రక్రియను నిర్వహించగల సామర్థ్యం అవయవ మార్పిడి రంగంలో దాని నాయకత్వాన్ని ప్రదర్శిస్తుంది. ఏకకాల కాలేయం , మూత్రపిండాల మార్పిడి విధానం రోగులు తక్షణ ప్రాణాంతక పరిస్థితులను అధిగమించడమే కాకుండా డయాలసిస్‌పై ఆధారపడటం వంటి దీర్ఘకాలిక సమస్యలను కూడా నివారిస్తుంది. రోగి ఇప్పుడు మల్టీడిసిప్లినరీ బృందం సంరక్షణలో బాగా కోలుకుంటున్నాడు, సంపూర్ణ మరియు ప్రపంచ-స్థాయి ఆరోగ్య సంరక్షణను అందించడంలో ఆసుపత్రి అంకితభావాన్ని మరింత ప్రదర్శిస్తుంది. మరింత సమాచారం కోసం, దయచేసి సంప్రదించండి: 9849020296 ఇతర సందేహాలకి 1800 102 7827 న సంప్రదించండి. అత్యవసర వైద్య పరిస్థితిలో, దయచేసి 9071 104 108కు ఫోన్ చేయండి

ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17(ప్రభాత ఉదయం) జిల్లాలో ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ పరిశీలించారు. మంగళవారం గద్వాల్ మండలంలోని పూడూర్ శివారులోని సర్వే నంబర్ 368లో ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన 10 ఎకరాల స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ యొక్క లోకేషన్ మ్యాప్‌ను పరిశీలించి, అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. కోర్టు నిర్మాణానికి సంబంధించిన రెండు వర్గాల న్యాయవాదుల నుంచి సమస్యలు విన్నారు. కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలం, గద్వాల-కర్నూల్ జాతీయ రహదారికి సమీపంలో ఉన్నట్లు గుర్తించారు.కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి రహదారి కనెక్టివిటీని కూడా పరిశీలించి, ప్రధాన రహదారి నుంచి ఇక్కడికి మంచి రహదారి కనెక్టివిటీని నిర్మించవచ్చని పేర్కొన్నారు. రెండు ప్రదేశాలను పరిశీలించి, ప్రజల సంక్షేమాన్ని

కోర్టు స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

ప్రాధాన్యంగా ఉంచుకుని, కోర్టు నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్, ఇరు వర్గాల బార్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

అరాచక, దుర్మార్గ నికృష్టమైన ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి, రైతులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా నాయకులు బాసు శ్యామల హనుమంతు నాయుడు, రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కురవ విజయ్ కుమార్ మాట్లాడుతూ... 'లగచర్ల రైతులకు జరిగిన అన్యాయాలను సరిదిద్దే దాకా,వారిపై పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకునే వరకు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్నలకు క్షమాపణ చెప్పేదాకా భారాస పోరాటం కొనసాగుతుంది' అని అన్నారు. 'తమ భూమిని కాపాడుకునేందుకు,ప్రభుత్వం గుంజు కుంటే ఇవ్వబోమని చెప్పినందుకు లగచర్లకు చెందిన గిరిజన, దళిత, బలహీనవర్గాల రైతులను జైల్లో పెట్టడంతో పాటు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపించారు. లగచర్ల రైతులు నెల రోజుల నుంచి జైలులో ఉన్నారని, ఆ గిరిజన రైతులకు సం కెళ్లు వేసి, యావత్ రాష్ట్ర రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానపరుస్తోంది అని మండిపడ్డారు.లగచర్ల అంశంపై అసెంబ్లీ లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చర్చ చేయాలని పార్టీ బీఏసీలో అడిగితే.. టూరిజం మీద మాట్లాడమన్నదం సిగ్గు చేట్టన్నారు. రైతన్నల హక్కులను రక్షించడం ప్రభుత్వ బాధ్యత, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విలువలతో ప్రభుత్వాలు ముందుకు సాగాలి. లగచర్ల ఘటనలో నిరంకుశ

విధానాలకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ నిలదీస్తుంది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంగడి బసవరాజ్,మోనేష్,శేఖర్ నాయుడు,నూరు పాషా, శ్రీరాములు, గంజిపేట రాజు, తిరుమలేష్,ముని మౌర్య,ఎస్.రాము నాయుడు, కృష్ణ గంగిమాన్ దొడ్డి నర్సింహులు,బాసు గోపాల్,భాస్కర్,ఆకె పోగురాజు, ప్రభాకర్,బాసు బోజ్జయ్య నాయుడు,ప్రవీణ్ కుమార్,టవర్ ముక్బాల్, నర్సింలు, రాము,తిమ్మప్ప,రవి గౌడ్,నల్లగట్ల రాముడు,ఆంజఇమానీలునేయులు, కర్రెప్ప, మునెప్ప, వెంకటేష్ నరసింహ,కళ్యాణ్,పరుశురాముడు, జగదీష్, ముజాబ్, శ్రీకాంత్,కామేష్,కృష్ణ రాముడు, జహంగీర్,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన ఏవో

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 17(ప్రభాత ఉదయం)కేటిదొడ్డి మండల పరిధిలోని పాగుంటా, వెంకటాపురం, నందిన్నె, మైలగడ్డ స్టేజ్ గ్రామాలలో గల ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్ దుకాణాలను మంగళవారం కేటిదొడ్డి మండల వ్యవసాయ అధికారి సాజిద్ రెహ్మాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ షాప్ లోని రికార్డులను పరిశీలించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసినప్పుడు కచ్చితంగా రసీదు ఇవ్వాలని, ఎప్పటికప్పుడు రికార్డులలో సరుకు విలువ నమోదు చేయాలని ఫర్టిలైజర్ యజమానులకు సూచించారు.

శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

గద్వాల జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 17(ప్రభాత ఉదయం) గద్వాల పట్టణంలోని కొలువుదీరిన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో మంగళవారం బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక దేవాలయ ధర్మకర్తలు విక్రమ్ సింహారెడ్డి, సుహాసిని రెడ్డి, సంయుక్తమ్మ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మకర్తలు మాట్లాడుతూ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. 21న స్వామి వారి పుణ్యాహవాచనము అంకురారోహణము ధ్వజరోహణము బేరి పూజ హోమము సాయంత్రం కల్యాణోత్సవం జరుగును. 22న ఆదివారం స్వామి వారి నిత్య హోమము, సాయంత్రం స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు ఊంజల్ సేవ ప్రసాద వితరణ రథోత్సవం కార్యక్రమాలు నిర్వహించబడును. డిసెంబర్ 23 సోమవారం రోజు స్వామి వారి పారువేట, తీర్థావళి, నాగవల్లి, పూర్ణాహుతి, దేవతావిసర్జనతో బ్రహ్మోత్సవాలు పూర్తి అగును కావున భక్తదులందరూ విచ్చేసి స్వామివారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించి బ్రహ్మోత్సవాలు కనులారా చూసి తరించగలరని పత్రికాముఖంగా భక్తులను ఆలయ ధర్మకర్తలు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ సేవా సంఘం నిర్వాకుడు అభిలాష్ , శ్రీకాంత్, బోరవెల్లి పవన్ కుమార్ ,వెంకటేశ్వర్ రెడ్డి, భాస్కర్ , కొత్త వెంకటేష్, సతీష్, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్పను దర్శించుకున్న కుక్కల బాలు ముదిరాజ్



శంషాబాద్. డిసెంబర్ 18(ప్రభాత ఉదయం)మండల పరిధిలో కవ్వగూడ గ్రామానికి చెందిన కుక్కల బాలు ముదిరాజ్ శబరిమలై వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. . అయ్యప్ప స్వామి దీక్షలో నిమగ్నమై గ్రామంలో పెద్ద ఎత్తున మహా పడిపూజ నిర్వహించారు. దీక్షానంతరం అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం ముగించుకొని శబరిమల బయలుదేరి వెళ్లారు. స్వామివారిని దర్శించుకుని ముడుపులు సమర్పించారు. ఈ సందర్భంలో కుక్కల బాలు ముదిరాజ్ మాట్లాడుతూ కవ్వగూడ గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు ఏలంటి కష్టాలు రావొద్దు అని మనసుపూర్తిగా హరిహర పుత్ర శబరిమల అయ్యప్ప స్వామి ని కోరుకున్నట్లు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.